## ఈటల రాజేందర్‌ను కలుసుకున్న దేశ్‌పాండే


ఈటలను సన్మానిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి టౌన్, జులై 5, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటి చైర్మన్‌గా నియా మకం అయిన మాజీ మంత్రి, హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్‌ను బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే కలుసుకుని ఘనంగా సత్కరించారు. బుధవారం షామీర్‌పే ట్‌లోని ఈటెల రాజేందర్ నివాసంలో రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే రాజేందర్‌కు పులబొకేలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే మాట్లాడుతూ రాజోయే శాసన సభ ఎన్నికల్లో ఈటెల రాజేందర్, కిషన్‌రెడ్డిల సారధ్యంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమ న్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట నర్సింహారెడ్డి, మందుల నాగరాజ్, దోమల విజయకు మార్, రాకేష్ గౌడ్, భాను తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ శాఖపై సమీక్షించిన కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జూలై5 ప్రభాతవార్త:** వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షిషా బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సం చాలకులు, జిల్లా వ్యవసాయ అధికారితో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉండే విధంగా ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అప్రమత్తంగా ఉంటూ ప్రణాళిక చేపట్టాలని, కల్తీ విత్తనాల నిరోధానికి ప్రతి ఎరువుల, విత్తనాల ఉదకాణాల సుముదాయాన్ని నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ పర్య వేక్షించాలన్నారు. రైతుబంధు, రైతుభీమా, పంట వివరాలను నమోదు చేసే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని, వరి నాట్లు ప్రారంభమైన నేపథ్యంలో మండల స్థాయిలో సరిపడా ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ ఎరువుల దుకాణాల ద్వారా సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆశా కుమారి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

## ఏ రాష్ట్రంలో లేని విధంగా 24 గంటల ఉచిత విద్యుత్

### పామాయిల్ తోటలతో రైతులకు ఆదాయం

### జిల్లా అన్ని రంగాలలో ముందంజ : మంత్రి హరీష్‌రావు

**న ంగునూర్, జూలై 5, ప్రభాతవార్త :** ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్‌ను ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మండల పరిధిలోని పాల మాకుల గ్రామంలో మహిళలకు కుట్టు శిక్షణ ఉచిత కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే వెంకటాపూర్‌లో సీసీ రోడ్డు, డంపింగ్ యార్డు, గోపాలకృష్ణ యాదవ సంఘం భవనం టాప్ ఎండ్ జిమ్, పల్లె ప్రకృతి వనం, రెడ్డి కమ్యూనిటీ హాల్, గొర్రెల హాస్టల్, రైతు వేదికలను ప్రారంభించారు. అలాగే వెంకటాపూర్ నుంచి ముగ్దుంపూర్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఖానాపూర్‌లో రజక సంఘం, గ్రామ ఫంక్షన్ హాల్‌తో పాటు గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో మూడు, నాలుగు గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారని తెలిపారు. సిఎం కెసిఅర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడంతో పాటు రైతులకు రైతుబంధు, రైతు బీమా అందించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఒంటరి మహిళలకు, అవివాహితలకు ఉచిత భోజనం పెట్టి ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేని యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించడం జరుగుతుందన్నారు. రైతులు అయిల్‌ఫామ్ తోటలసాగుపై దృష్టి పెట్టాలన్నారు. అయిల్‌ఫామ్ తోటల సాగుతో అధిక అదాయం వస్తుందన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ సైతం నర్మేటలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

### గుర్రాలగొంది గౌడ కులస్తుల ఏకగ్రీవ తీర్మాణం

మా గౌడ కులస్తుల గంపగుత్త ఓట్లన్నీ మీకే అంటూ నారా యణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామ గౌడ కులస్తులు ప్రతిజ్ఞ చేస్తూ ఏకగ్రీవ తీర్మాణం చేసిన పత్రిని మంత్రి హరీష్‌రా వుకు అందజేశారు. సిదిపేటలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం గుర్రాలగొంది బీడీలు చేసుకునే మహిళలు 49 మందికి ఇండ్ల పట్టాలు, గౌడ కులస్తులకు 5 ఎకరాల స్థలం పట్టా కాఫీని అంద జేసి మంత్రి హరీష్‌రావు మాట్లాడారు. నా బలం మీరు నా బలగం మీరేనని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## జలమయమైన విసంత్ విహార్ కాలనీ

### -శాశ్వత చర్యలు చేపట్టాలని కాలనీ వాసుల డిమాండ్


భారీ వర్షానికి జలమయమైన వసంత్ విహార్ కాలనీ

**జహీరాబాద్, జులై 5, ప్రభాతవార్త:** మంగళవారం రాత్రికి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని వసంత్ విహార్ కాలనీ పూర్తిగా జలమయమయింది. పట్టణంలోని ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీరు దిగువ ప్రాంతంలో ఉన్న వసంత్ విహార్ కాలనీలోకి చేరుకోవడంతో కాలనీలోని పలు భవనాలు నీటిలో మునిగిపోగా, కాలనీ మొతం నీటితో నిండుకుపోయింది. వరద నీరు దిగువకు వెళ్లడానికి సరైన మురుగు కాల్వలు లేకపోవడంతో వసంత్ విహార్ కాలనీ నీట మునిగిపోవాల్సి వస్తోందని కాలనీ వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే తమ కాలనీ నీట మునగాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వసంత్‌విహార్ కాలనీ వాసులు ఆర్‌డిఓ వెంకరెడ్డికి కాలనీలోని సమస్యలను తీసుకుపోగా స్పందించిన ఆర్‌డిఓ ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ మల్లారెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సంధ్యారాణి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాజకుమార్, మున్సిపల్ సిబ్బంది జలమయమైన ప్రాంతాన్ని, వసంత్‌నగరర్ కాలనీని సందర్శించి సహాయక చర్యలు చేపట్టారు.

## ఫసల్‌వాడి పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు

**సంగారెడ్డి టౌన్, జులై 5, ప్రభాతవార్త:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైద్రాబాద్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ యస్ శశిధర్‌రెడ్డి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు మండలంలోని ఫసల్‌వాడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, పాఠశాల ఆవరణలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల పరిసరాలను న్యాయమూర్తి హన్మంతరావు పరిశీలించి పాఠశాల పరిసరాలు అరిశుభ్రంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కుర్చీలు వేయిస్తుండటం చూసి ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులతో కుర్చీలు వేయించడం ఏమిటని ఉపాధ్యాయులను ప్రశ్నించగా ఉపాధ్యాయులు నీళ్లు నములుతూ సరైన సమాదానం చెప్పలేకపోవడంతో న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల తరుపై అక్కడి నుంచే న్యాయమూర్తి జిల్లా విద్యాధికారికి ఫోన్‌లో ఫిర్యాదు చేయగా స్పందించిన డిఈఓ తుగ చర్యలు తీసుకుంటామని హామి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెడ్‌మాస్టర్ చంద్రయ్య పాల్గొన్నారు.


పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న న్యాయమూర్తి దృశ్యం

## రాష్ట్రం ఏర్పాటుతోనే కొమురవెల్లి మల్లన్న ఆలయం అభివృద్ధి

### సిఎం హోదాలో కెసిఆర్ పట్టువస్త్రాలు సమర్పణ : మంత్రి హరీష్‌రావు


కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్న మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు

**కొమురవెల్లి, జూలై 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొమురవెల్లి మల్లన్న దేవాలయం దినదినాభివృద్ధి చెందుతుందని..కొమురవెల్లి మల్లన్నకు సిఎం హోదాలో కెసిఅర్ పట్టువస్త్రాలు సమర్పించారని రాష్ట్ర అర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ క్యూ-లైన్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు బుధవారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌తో కలిసి శ ంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌తో కలిసి పట్నం వేసి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మల్లన్న దివ్య క్షేత్రంలో రూ.12 కోట్లతో క్యూలైన్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు ఇక్కడికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు ఉండేవి కావన్నారు. దేవాలయ అభివృద్ధికి రూ. 36 కోట్లు ఖర్చు చేసి వివిధ పనులు చేపట్టడం జరిగిందన్నారు. మల్లన్న కళ్యాణోత్సవంలో ఇచ్చిన హామీ మేరకు మల్లన్నకు బంగారు కిరీటం, వెండి తలుపులు, వెండి ముఖద్వారాలు చేయించినట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అతిపెద్ద మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మించమన్నారు. అ గోదావరి జలాలు తెచ్చి మల్లన్నకు కాళ్లు కడిగి సిఎం మొక్కు చెల్లించుకున్నారని తెలిపారు. రాజీవ్ రహదారి నుంచి అలయానికి వచ్చేలా రూ. 10.30 కోట్ల నిధులతో డబుల్ లైన్ రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. మంత్రులు శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ ఇతర దాతల సహకారంతో దేవాలయ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అలయ ఈవో బాలాజీ, సర్పంచ్ సార్ల లత, ఎఈవోలు అ ంజయ్య, అలయ చైర్మన్ గీస బిక్షపతి, ప్రధాన అర్చకులు మల్లికార్జున్, డైరెక్టర్లు వీరారెడ్డి, సమ్మిరెడ్డి సౌజన్యరెడ్డి, గిరిధర్, బుచ్చిరెడ్డి, ఎంపిపి కీర్తన, జడ్పీటిసి సిద్దప్ప, అలయ అర్చకులు, బిఅర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ప్రశాంత వాతావరణం

**-సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలు చేస్తే అరెస్ట్ చేస్తాం**
**-11 మంది అరెస్ట్, రిమాండ్**
**-మీడియా సమావేశంలో సిపి శ్వేతరెడ్డి**


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపి శ్వేతరెడ్డి

**గజ్వేల్, జులై 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని పిడిచెడ్ రోడ్డులో ఉన్న శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసి ప్రజల మనోభావాలు దెబ్బ తీసేలా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని సిద్దిపేట సిపి ఎన్.శ్వేతరెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత రెండు రోజులుగా జరుగుతున్న ఇరువర్గాల ఘర్షణ దృష్ట్యా 11 మందిపై కేసు నమోదు చేశామన్నారు. వర్గ వైశమ్యాలను రెచ్చగొట్టే విధంగా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి వారిని గుర్తించి చట్ట ప్రకారం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. శివాజీ విగ్రహం వద్ద సందీప్ అనే వ్యక్తిపై హత్యాయత్నం చేసిన వ్యక్తులు ఇద్దరిని 12 గంటలలోపు అరెస్ట్ చేశామన్నారు. మిగతా నిందితులను గుర్తించి అరెస్ట్ చేస్తామని, ఇంకా కేసుల విచారణ కొనసాగుతుందన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించే ఒక వర్గం వారు ఇంకో వర్గాన్ని మనోభావాలు దెబ్బతీసేవిధంగా మాట్లాడినా, ప్రవర్తించినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత రెండు రోజుల నుండి అరెస్ట్ చేసిన నిందితుల్లో సంగాపూర్‌కు చెందిన మహ్మద్ ఇమ్రాన్(24), మహ్మద్ అఖిల్(25), మహ్మద్ జహీర్(51), బూర్గుపల్లికి చెందిన ముషణం కరుణాకర్‌గౌడ్(25), గౌరారంకు చెందిన మఠం మహిపాల్(30), గజ్వేల్ పట్టణానికి చెందిన కాశమైన నవీన్ (23), గచ్చుబాయి మహేష్‌గౌడ్ (33), ప్రజ్ఞాపూర్‌కు చెందిన గుజ్జేటి సా యితేజ (20), గజ్వేల్ పట్టణానికి చెందిన మహ్మద్ గౌస్ (22), సంగాపూర్‌కు చెందిన మహ్మద్ ఖదీర్(32), గజ్వేల్ పట్టణానికి చెందిన మహ్మద్ నహీమ్(20)లు ఉన్నారని తెలిపారు.

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు**

గజ్వేల్ పట్టణంలో గత రెండు రోజులుగా రెండు వర్గాలకు ఘర్షణ జరుగుతున్న సందర్భంలో సోషల్ మీడియాలో కొందరు కావాలని అసత్య వార్తలు, ప్రచారాలను చేస్తున్నారని అట్టి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని సిద్దిపేట సిపి శ్వేతరెడ్డి హెచ్చరించారు. గజ్వేల్ పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొన్నదని, ఇకనుండి ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. సోమవారం, మంగళవారం జరిగిన సంఘటనలపై కేసులు నమోదు చేసి సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగిందని కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా జరిగిన సంఘటనలు స్టేటస్‌లో పెట్టుకొని వాటిని గ్రూపుల్లో ఫార్వర్డ్ చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. సోషల్ మీడియాపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పై సంఘటనల విషయంలో ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, కేసుల విచారణ గురించి ప్రత్యేక బృందం టెక్నాలజీ, సిసి కెమెరాల ద్వారా సమాచారం ద్వారా నిందితులను త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు.

**చీకోటి ప్రవీణ్‌పై కేసు నమోదు**

గజ్వేల్ పట్టణంలో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో మంగళవారం ఎలాంటి అనుమతి లేకుండా హైందవ నాయకులు చీకోటి ప్రవీణ్ గజ్వేల్ పట్టణానికి రావడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు సిపి శ్వేతరెడ్డి పేర్కొన్నారు. చీకోటి ప్రవీణ్ ఛత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పట్టణంలో అనుమతి లేకుండా పెద్ద ర్యాలీ నిర్వహించి అక్కడి నుండి ఘర్షణలో గాయపడ్డ కాశమైన సందీప్‌ను పరామర్శించి వెళ్ళినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గజ్వేల్ ఏసిపి రమేష్, పోలీసులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఆగని ఇసుక అక్రమ దందా

### అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపులు అధికారుల హెచ్చరికలు బేఖాతరు


డంపు చేసిన ఇసుక దృశ్యం

**రామాయంపేట,జూలై 5, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో అక్రమ ఇసుక వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. ఇసుక మాఫియా ఆగడాలు మితిమీరి పోతున్నాయి. లారీల కొద్ది ఇసుకను వేరే ప్రాంతాల నుంచి తీసుకువచ్చి పట్టణంలో అక్రమంగా డబ్బు సంపాదిస్తూ తమ వ్యాపార్యాన్ని బహిరంగంగానే చేసుకుంటున్నారు. ఇసుక అమ్మబడును అనే బోర్డు పెట్టి మరి ఇల్లీగల్ వ్యాపారాన్ని చేసుకుంటున్నా నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చేస్తున్నారు. కేవలం పత్రికల్లో ఇసుక కథనాలు వచ్చినప్పుడు మాత్రమే దాడులు చేసి సీజ్ చేసిను ఇసుకను తిరిగి వేలంపాట ద్వారా మళ్లీ వారికే కట్టబెడుతున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినపడుతున్నాయి. వివరాల్లోకి వెళితే అక్రమంగా ఇసుకను తీసుకువచ్చి వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ నిత్యం లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. గతంలో పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన అధికారులు ఇసుకడంపులపై దాడుల చేసి హెచ్చరికలు చేశారు. అధికారుల హెచ్చరికలు బేఖాతరు చేస్తూ తిరిగి వ్యాపారం కొనసాగిస్తున్నారు. మమ్మల్ని ఎవరేం చేస్తారు అన్న ధీమా అక్రమ ఇసుక వ్యాపారుల్లో కనిపిస్తుంది. రామాయంపేటలో ఇసుక వ్యాపారస్తులు తిరిగి వాళ్ల వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇసుకను రోడ్డు పక్కన గుట్టలు గుట్టలుగా పోసి యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. రామాయంపేట పట్టణంలోని నిజామాబాద్ రోడ్డు వైపు ముగ్గురు వ్యాపారులు ఈ వ్యాపారాన్ని దర్జాగా నడిపిస్తున్నారు.

**వాల్టా చట్టానికి తూట్లు**

రామాయంపేట పట్టణంలో అక్రమంగా ఇసుక రవాణా చేసే వ్యాపారులు,రామాయంపేట ఉమ్మడి మండల పరిసరప్రాంతాల్లో ఉన్న వాగుల నుంచి, అటవీ ప్రాంతాలనుంచి రాత్రి వేళలో లారీల ద్వారా తీసుకువచ్చి ఇక్కడ నిలువ చేసి విక్రయాలు చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే పాత వే బిల్లులను చూపించి వ్యాపారం నిర్వహిస్తున్నారు. అలాగే ఇతర ప్రాంతాలకు వెళ్లే వే బిల్లులు కూడా వాడుకుంటున్నారు. గతంలోనూ పలుమార్లు వెవెన్యూ అధికారులు ఇసుక డంపులపై దాడులు చేసి ఇసుక సీజ్‌చేసి హెచ్చరికలు జారీ చేశారు. అనుమతులు లేకుండా ఇసుక వ్యాపారం నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. రామాయంపేటలో ఇసుక వ్యాపారానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని మైనింగ్ అధికారులు చెప్తున్నారు. అయినా రామాయంపేట పట్టణంలో యథేచ్ఛగా ఇసుక వ్యాపారం జరగడంపై రెవెన్యూ అధికారులు మైనింగ్ అధికారులపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## గడిపెద్దాపూర్‌లో అడుగడుగునా విద్యుత్ సమస్యలు


విద్యుత్ స్తంభంపై మంటల దృశ్యం

**అల్లాదుర్గం, జూలై5 ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలో ప్రతి వీధి వీధినా విద్యుత్ సమస్యలు దర్శనమిస్తున్నాయి. వీటిని పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించాలని తెలిపినా స్పందించకపోవడం, చరవాణిలో ఇష్టానుసారంగా మాట్లాడటం చర్చనీయంశంగా మారింది. గ్రామంలోని ప్రతి వీధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విద్యుత్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, దానితో పాటు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ గ్రామస్థులు మండిపడుతున్నారు. తేలిక పాటి వర్షాలకు సైతం పలు విద్యుత్ స్తంభాలపై మంటలు చెలరేగి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడి వీధులు అంధకారంగా మారుతున్నాయి. ఆ సమయంలో హాని కలిగించే విషపూరితమైన పురుగుల వల్ల ఏదైనా జరగరాని సంఘటన జరిగితే బాధ్యులు ఎవరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్ అధికా రులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో కరెంట్ బిల్లులు చెల్లించమంటున్నారు. మండలంలో ఎక్కడా తలెత్తని సమస్యలు గడిపెద్దాపూ ర్‌లోనే చీటికీ మాటికీ చోటుచేసుకోవడంతో పాటు కనెక్షన్లలో ఓవర్ లోడ్ వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేయడం లాంటి సమస్యలు తెలెత్తుతున్నాయన్నారు. విద్యుత్ స్తంభాలపై పిట్టగూడులను, చెట్ల తీగలను వేసవి కాలంలోనే సరిచేసుకోవాల్సిన అధికారులు వర్షాకాలంలో చేయడం ఏంటని పలు కాలనీల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయంతో నానా ఇబ్బందులకు గరవుతున్నట్లు తెలిపారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గడిపెద్దాపూర్‌లో నెలకొన్ని విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని గడిపెద్దాపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.


రైతుల పోరు యాత్రలో మాట్లాడుతున్న జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బివి శ్రీనివాస్

## సిఎం కెసిఆర్‌ను గద్దె దించడమే లక్ష్యంగా శ్రమిద్దాం

**-ప్రధాని మోడి, సిఎం కెసిఆర్‌లు ఇద్దరూ తోడు దొంగలే**
**-యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి.శ్రీనివాస్**

**వర్గల్, జులై 5 (ప్రభాతవార్త):** కర్ణాటక తరహాలో రాష్ట్రంలో సిఎం కెసిఆర్‌ను గద్దె దించడమే లక్ష్యం యూత్ కాంగ్రెస్ శ్రేణులు శ్రమించాలని జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బివి శ్రీనివాస్, మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలకేంద్రంలో బుధవారం రైతుల పోరు యాత్ర, యువ పోరాట యాత్రను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. సిఎం కెసిఆర్, ప్రధాని నరేంద్రమోడి ఇద్దరు తోడు దొంగలేనని, ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని దుర్మార్గులని విమర్శించారు. ముఖ్యంగా పేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ భూములు పంపిణీ చేయగా కార్పోరేట్ అవతారమెత్తిన సిఎం కెసిఆర్ వాటిని లాక్కుంటూ లక్షలాది కుటుంబాలను రోడ్డున పడేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే సిఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రులు అవినీతి అక్రమాలకు పాల్పడగా, అధికారం చేపట్టగానే వారి అవినీతిపై విచారణ జరిపి జైలుకు పంపిస్తామని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణకు తీవ్ర అన్యాయం చేయగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మూడు ఎకరాల భూపంపిణీ, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూం ఇళ్ళ మంజూరు, దళితబంధు, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి తదితర హామీలు ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్రంలో తూతూ మంత్రంగా ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో నిరుద్యోగులు, యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ అధికారం చేపట్టగానే రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ అమలు చేస్తామని అన్నారు. కర్ణాటకలో 40 శాతం కమిషన్ పొంది బిజెపి ఓడిపోగా, రాష్ట్రంలో 30 శాతం దళితబంధు కమిషన్ తీసుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెప్పారు. అబద్దాలే పెట్టుబడిగా హామీలు గుప్పిస్తున్న సిఎం కెసిఆర్, ప్రధాని నరేంద్రమోడిలను గద్దె దించడమే యూత్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని, ఇందు కోసం నిద్రాహారాలు మాని ప్రజలను చైతన్యం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి అధ్యక్షతన వహించగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఆర్‌జి వినోద్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, పార్లమెంట్ ఇన్‌ఛార్జి జగదీశ్వర్‌రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, మాజీ ఎంపిపి మోహన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నేతలు శ్రావణ్, రమేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థను అగ్రభాగాన నిలపండి

### విద్యార్థులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విజ్ఞప్తి



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

**పటాన్‌చెరువు, జులై 5, ప్రభాతవార్త:** విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఫలితాలు అత్యంత కీలకమని, బంగారు భవితకు బాటలు వేసుకునేందుకు ఈ ఫలితాలు ఎంతగానో ఉపకరిస్తాయని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. విద్యా రంగంలో పటాన్‌చెరువు నియోజకవర్గం అద్భుత ఫలితాలు సాధిస్తోందన్నారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 960 మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్య, వైద్యం ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశాలన్నారు. ఇందుకు అనుగుణంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం విద్యారంగం, వైద్యరంగం బలోపేతానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యున్నత ప్రమాణాలతో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిపై ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. పటాన్‌చెరువులో చేపట్టిన కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను ఈ విద్యా సంవత్సరం నుండి అందిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, డిఎస్‌పి భీమ్‌రెడ్డి, ఎంపిపిలు ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటిసిలు సుధాకర్‌రెడ్డి, సుప్రజా వెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, ఏఎంసీ ఛైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, మున్సిపల్ ఛైర్మన్లు రోజా బాల్‌రెడ్డి, లలితా సోమిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్‌గౌడ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లర్ల దశలోనే అదనపు తరగతి గదుల భవనం

**ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**
**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు**



మదూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లర్ల దశలోనే ఉన్న అదనపు తరగతి గదుల భవనం

**చిన్నశంకరంపేట, జూలై 5, ప్రభాతవార్త:** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు-మన బడి ద్వారా సదుపాయాలను కల్పించి వాటిని తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పనులను పూనుకుంది. పాఠశాలలు తిరిగి ప్రారంభమైనప్పటికి పనులలో వేగం కలగపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నశంకరంపేట మండలం మదూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మన ఊరు - మన బడికి ఎంపిక చేశారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా పనులలో వేగం లేకపోవడం వల్ల లక్ష్యం నీరుగారుతుంది. ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గజగట్లపల్లి, వెంకట్‌రావుపల్లి, సంగాయపల్లి, శాలీపేట గ్రామాలలోని సుమారు 400 మంది విద్యార్థులు ఆరు నుండి 10వ తరగతి వరకు చదువుకోవడానికి వస్తుంటారు. పాఠశాలకు ఆనుకుని గతంలో శిథిలావస్థలో ఉన్న రెండు భవనాలు ఉండేవి వాటిని తొలగించి వాటి స్థానంలో అదనపు గదులను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నెలలు గడుస్తున్నా పనులు మాత్రం సాగడం లేదు. నిర్మాణానికి తీస్తున్న గుంతల మట్టిని తరగతి గదుల ముందు, పాఠశాల ఆవరణలో పోయడంతో ఇబ్బంది పడుతున్నామని, శౌచలయాలకు వెళ్లాలంటే వేరే భవనం చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు తెలిపారు. కూత వేటులో ఉన్న గజగట్లపల్లిలోని ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనులు జరగకపోవడంపై విద్యార్థుల తల్లితండ్రులు మండిపడుతున్నారు.



సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, తదితరులు

## సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం

**మెదక్ అర్బన్, జూలై 5 ప్రభాతవార్త:** ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటులో భాగంగా బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తూ జీవో వెలువడిన వెంటనే మెదక్‌లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తా వద్ద పెద్దఎత్తున సంబరాలు జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, జిల్లా మంత్రి తన్నీరు హరీష్‌రావుల చిత్రపటాలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కార్యకర్తలు పెద్దఎత్తున బాణా సంచాలు కాల్చి ప్రజలకు స్వీట్లు పంచడం జరిగింది.

## మహిళలు, విద్యార్థుల రక్షణకే షీటీమ్స్ : సిఐ




విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, జూలై 5, ప్రభాతవార్త:** టెక్నాలజీతో చాలా ఉపయోగాలు ఉన్నాయని..దాని మాటునే సైబర్ నేరాలు దాగి ఉన్నాయని..గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మహిళా పోలీసు స్టేషన్ సీఐ దుర్గ తెలిపారు. మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఫోన్‌కు వచ్చే గుర్తు తెలియని వ్యక్తులు పంపించే ఎలాంటి లింక్స్ ఓపెన్ చేయొద్దని సూచించారు. కొంత మంది వ్యక్తులు సైబర్ నేరాల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారని వాపోయారు. సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలకు చెక్ పెట్టాలంటే..సైబర్ పోలీసుల సూచనలు తప్పక పాటించాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు సంబంధించిన వివరాలు, ఓటిపి తదితర నంబర్లు ఇవ్వొద్దన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్‌సీఆర్‌పి పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. షీటీమ్స్ బృందాలు మహిళలు, విద్యార్థుల భద్రత రక్షణ కోసం పనిచేస్తాయన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులకు ఎదైనా అవసరం ఉంటే డయల్ 100కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పరమేశ్వరచారి, నర్సింలు, స్నేహలతరెడ్డి, షీటీమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

**మెదక్, జూలై 5, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమితులైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను బుదవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్ మర్యాదపూర్వదపూర్వకంగా కలిశారు. బిజెపి రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ నియమితులైనందున ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ శాలూవా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లతరమేశ్ యాదవ్, నాయకులు సతీశ్‌యాదవ్, నవీన్‌యాదవ్, దేవేందర్ పాల్గొన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి బలోపేతం

**బిజెపి ఒబిసి జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్**



కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న రమేశ్‌గౌడ్ తదితరులు

**మెదక్, జూలై 5, ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి బలోపేతం అయందని ఆ పార్టీ ఓబిసి జిల్లా అధ్యక్షులు రమేశ్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి విధానాలను, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి పర్యటించి ప్రజలోకి తీసుకెళ్ళి చైతన్యవంతులను చేశామన్నారు. దీంతో నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి మరింత బలపడిందన్నారు. బిజెపి పట్ల ప్రజల్లో విశ్వాసం కలిగినందున నర్సాపూర్ నియోజకవర్గంలో జెండాను ఎగురవేడం ఖాయమన్నారు. అంతేగాక నూతనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా కిషన్‌రెడ్డి నియమితులైనందున బిజెపి పార్టీ రాష్టన వ్యాప్తంగా బలోపసేతమై రాష్ట్రంలో కూడ బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందన్నా ధీమాను ఓబిసి జిల్లా అధ్యక్షులు పాపగారి రమేవ్‌గౌడ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, చిన్న పిల్లల అక్రమ తరలింపు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



తహసీల్దార్ చంద్రశేఖర్ రావుకు కరపత్రాన్ని అందజేస్తున్న సత్యనారాయణ

**కొల్చారం, జూలై 5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కైలాష్ సత్యార్థి సెంటర్ ఫర్ యాక్షన్ రీసెర్చ్ పీపుల్స్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ కార్పెడ్ సంస్థ సత్యనారాయణ బాల్య వివాహాలు, చిన్న పిల్లల అక్రమ తరలింపు తదితర అంశాలపై బడి ఈడీ పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బుధవారం ఆడపిల్లలపైన జరిగే లైంగిక వేధింపుల, ఉచిత నిర్భంద విద్యా హక్కు చట్టం, బాలల హక్కుల గురించి, బాల కార్మిక వ్యవస్థలను నిషేధించాలని ప్రజల్లో చైతన్యం కల్పించాలని తహశీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ ప్రభాకర్‌లకు వివరించడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు బాల బాలికలపైన అవగాహన ఉండేలా అందరం కలిసి కట్టుగా చేసి బాలల హక్కులను కాడుకుందామన్నారు.

## మండలాలకు కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుల నియామకం

**మెదక్ అర్బన్, జూలై 5 ప్రభాతవార్త:**
మెదక్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 6 మండలాలు, 2 పట్టణాలకు నూతనంగా అధ్యక్షుల నియామకాలు చేపడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పాపన్నపేట మండల అధ్యక్షులుగా బి. గోవింద్ నాయక్, శంకరంపేట మండల అధ్యక్షులుగా పి. రమణ, రామాయంపేట మండల అధ్యక్షులుగా బి. శ్యామ్‌రెడ్డి, రామాయంపేట పట్టణ అధ్యక్షులుగా సి. యాదగిరి, మెదక్ మండల అధ్యక్షులుగా కె. శంకర్, మెదక్ పట్టణ అధ్యక్షులుగా జి. ఆంజనేయులుగౌడ్, ఘనపూర్ మండల అధ్యక్షులుగా ఎల్. శ్రీనివాస్, నిజాంపేట మండల అధ్యక్షులుగా లింగంగౌడ్‌లను నియమించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన అల్లికోల్ తండా సర్పంచ్

**శంషాబాద్ జూలై 5,ప్రభాతవార్త :**
శంషాబాద్ మండలంలోని అల్లికోల్ తండా సర్పంచ్ కేతావత్ రేణుక రాజు నాయక్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ చేరారు.గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిక రేణుక రాజు నాయక్ బిజెపి పార్టీ లో చేరారు.సర్పంచ్ తన అనుచరులతో కలిసి బిజెపికి రాజీనా మా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. మండ ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి ,జూకల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాష్ గౌడ్ సమ క్షంలో పార్టీలో చేరారు.బిఆర్ఎస్ పార్టీ గిరజనుల సంక్షేమం కోసం గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంపొందించడం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నదని వీటికి ఆకర్షితులై పార్టీలో చేరు తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడు తూ...బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు పార్టీ పథకాలకు ఆకర్శితులై గిరిజనులు పార్టీలో చేరడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.గిరిజనులు దళితుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్,డిసిసిబి డైరెక్టర్ బి.సతీష్,మండల పార్టీ యూత్ అధ్యక్షుడు నందిగామ రాజశేఖర్,సింగిల్ విండో డైరెక్టర్ హీరే కార్ శివాజీ,పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టే : ప్రసాద్‌కుమార్

**మర్పల్లి జూలై 5 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని మాజి మంత్రి జి ప్రసాద్ కుమార్ అన్నారు.బుదవారం నాడు మర్పల్లి మండలంలోని సిరిపూరం గ్రామాంలో బిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి సుమారు 40 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల పంటల రూణాలు మాఫి చెస్తాం అని 500 లకే గ్యాస్,18 సంవ త్సరాలు నిండిన విధ్యర్థులకు ఎలాకా్ట్రానిక్ స్కుటర్స్ పంపిణి చెస్తాం అని 4000ల పేన్షన్ ఇస్తాం అని ప్రతి కార్యకర్త గ్రామా స్థాయి నుండి పార్టీ బలోపెతానికి కృషి చెయాలని కోరారు.ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు రవిందర్ సినియర్ నాయకులు శంకరయ్యగౌడ్,వికారాబాద్ ఇంచార్జి శ్యామల రఘుప తిరెడ్డి నాయకలు తులసిదాస్ మర్రి రాచిరెడ్డి పాల్గోన్నారు.

## ధారూర్ సిఐగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరణ

**ధారుర్ జూలై5,ప్రభాతవార్త :**
ధారుర్ సిఐగా రామకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సైలు,పోలీస్ సిబ్బంది,పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.ఇటీవల ఇక్కడ పనిచేసిన సిఐ అయ్యప్ప డిఐజి కార్యాలయానికి బదిలీ అయ్యారు.వికారాబాద్ స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చిన రామ కృష్ణ ఛార్జ్ తీసుకున్నారు.

## మంత్రి మల్లారెడ్డిని కలిసిన మేడ్చల్ నూతన సిఐ

**మేడ్చల్, జులై 5. ప్రభాతవార్త ః**
మేడ్చల్ సీఐగా బాధ్యతలు తీసుకున్న నర్సింహ సంజయ్‌రెడ్డి బుధవారం కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సీఐకి మంత్రి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి, బిఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్‌యాదవ్, పార్టీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, నర్సింహరెడ్డి, దేవేందర్‌రెడ్డి, యాదగిరిగౌడ్, రామస్వామి, నవీన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

**సిఐని కలిసిన నేతలు**

మేడ్చల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహ సంజయ్‌రెడ్డిని పలువురు నేతలు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ మల్లికార్జున్ ముదిరాజ్, నాయకులు భాగ్యరెడ్డి, పరుషరాం, రామకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షుడు విజయ్‌రావు తది తరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు వెల్లువ

**మేడ్చల్, జూలై 5, ప్రభాతవార్త :**
బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటి చైర్మన్‌గా ఎన్నికైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను మేడ్చల్ మున్సిపల్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటలనఉ శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు అంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌దాస్, నాయకులు ఈశ్వర్, వెంకటేష్ చారీ, రాఘవరెడ్డి, కేశవరెడ్డి, రవికుమార్, సాయిచరణ్ పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

**దౌల్తాబాద్, జులై 5 ప్రభాతవార్తః** మండల పరిధిలోని గుం దెపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆదేశానుసారం ఆయన వ్యక్తిగత సహాయకులు గ్రామానికి చెందిన సాయప్పకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.1లక్ష 50 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోట్ల మహిపాల్, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిరెడ్డి, మహిపాల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**దౌల్తాబాద్, జూలై 5 (ప్రభాతవార్త):**
పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బుధవారం కార్మికులు ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. కనీస వేతనాలు అమలు చేస్తూ మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం గురువారం నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కురుమని సాయిలు, సాయిదాస్, రాములు, మల్లయ్య, దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన పోలీస్ అభ్యర్థులు

**బొంరాస్‌పేట్, జూలై 5,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎంపి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని అయన నివాసంలో బొంరాస్‌పేట్ మండలానికి చెందిన పోలీస్ అభ్యర్థులు కలిసి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ఎస్‌పి పోస్టులన్ని పాతపద్దతిలోనే నియమించాలన్నారు. ప్రభుత్వం పోలీస్ నియ మాకల కోసం జీఓ 46లో ఉన్న రేషియో వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపో తున్నారని అన్నారు.ఈ పద్ధతి ప్రకారం ఏ రాష్ట్రంలో కూడా నియమించడం లేదన్నారు.ఉన్న పోస్టులలో సగం పోస్టులు హైదరాబాద్‌లో వేయడం వలన మిగ తా 29 జిల్లాలకు చెందిన అభ్యర్థులకు అన్యాయం జరుగుతందని తెలిపారు.జీఓ 46ను రద్దు చేయకపోతే చాలా మంది అభ్యర్థులు ఉద్యోగాలను కోల్పోవలసి వస్తుందన్నారు. అందుచేత ప్రభుత్వం విడుదల చేసిన జీఓను వెంటనే రద్దుచే యాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌గౌడ్, సురేష్,ఆనంద్, షబోదీన్, శ్రీను, నరేష్, అనిల్ కుమార్ యాదవ్,హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## విచారణకు ఆదేశించిన కలెక్టర్

**బషీరాబాద్,జూలై 5,ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో అన్యమత ప్రచారం చేసిన ఓ ఉపాధ్యాయుడిపై పలు పత్రికల్లో వచ్చిన వాస్తవ కథనాలపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి విచారణకు ఆదేశించారు.పూర్తి వివరాల్లోకి వెళితే బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ ప్రభుత్వ పాఠశాలలో విధుల నిర్వహించిన కుర్మ రత్నం.( రెండు నెలల క్రితం సస్పెండ్ నోటీసు అందుకున్నారు.) విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పల్సింది పోయి అన్యమత ప్రచారం,బ్రాహ్మణ కులాన్ని దూషించటం.బాలికల పట్ల తరగతి గదిలో అసభ్యకరంగా ప్రవర్తించిన తీరిపై విద్యార్థుల తల్లిదండ్రులు జనవరి 5వ తేదీన బషీరాబాద్ మండల విద్యాధికారికి,జిల్లా విద్యాధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.అప్పట్లో అధికారులు విచారణ జరిపి వదిలే యటంతో జిల్లా కలెక్టర్ దీనిపై పూర్తి విచారణ జరిపి ఉపాధ్యాయుడు కుర్మ రత్నంపై చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా నమో ఆరోగ్యమస్తు

**-పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి**

**కొత్తూర్, జూలై 5, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని తీగాపూర్, తిమ్మాపూర్, పెంజర్ల, కొడిచర్ల, స్టేషన్ తిమ్మాపూర్ గ్రామాలలో పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బీజేపీ సీని యర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి నమో ఆరోగ్యమస్తు కార్యక్రమ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈసందర భ్ంగా పాలమూరు విష్ణువర్ధన్ మాట్లాడుతూ.... ప్రజల నుంచి ముఖ్యంగా వయోజనుల నుంచి విశిష్ట స్పందన లభిస్తుందన్నారు. 30రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామాల్లో పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న 1050మందికి చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు మల్‌రెడ్డి మహేంద ర్‌రెడ్డి, శ్రీనివాస్, మోహన్‌నాయక్, శ్రీశైలం, సుభాష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, గణేష్, కిరణ్, యాదయ్య, మోహన్ రెడ్డి, శేఖర్, అంజయ్యచారి, శ్రీకాంత్‌రెడ్డి, శివశంకర్, రమేష్, శేఖర్, జంగయ్య, మాధవులు, శివ, బీజేపీ సీనియర్ నాయకులు నరసింహ్మాగౌడ్, మల్లేష్, రణదీర్, శ్రీశైలం, రాఘవేందర్‌రెడ్డి, రవితేజ, కుమార్, శ్రీనివాస్, రాఘవేందర్, రమేష్, అనిల్, రవి, అమరేందర్, మహేష్, రాము, వివిధ గ్రామాల బీజేపీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బ్రహ్మ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కొడంగల్,జూలై 5ప్రభాతవార్త**
బ్రహ్మణుల హక్కులు,ఆత్మ గౌరవం కోసం పోరాటానికై ఈనెల 9న హైద్రాబాద్‌లో చేపట్టినున్న బ్రహ్మ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బ్రహ్మణ సంఘం రాష్ట్ర ఉపాద్య క్షులు లోకూర్తి జయతీర్థాచారి, కిట్టుస్వామి, లక్ష్మీనారాయణజ్యోషి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రచారీలు కోరారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మణ సంఘం సభ్యుల సమక్షంలో బ్రహ్మ గర్జన బహిరంగ సభ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుత ఈనెల 9న మధ్యాహ్నం 2 గంటలకు హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బ్రహ్మ గర్జన భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఇందులో 10వేల మంది మహిళలతో శ్రీలలితా విష్ణు సహస్రనామయ పారాయణము,వేద ఘోష,పీఠాధిప తుల అనుగ్రహ భాషణం,సాంస్రతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు.ఇందుకుగాను జిల్లా పరిధిలోని నలుమూలల నుంచి బ్రహ్మణులు అధిక సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు అక్కి శ్రీనివాసామూర్తి,వాజిరాజ్‌రావు తది తరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు చెట్లే ప్రాణాధారం

**మొయినాబాద్, జూలై 5 ప్రభాతవార్త:**
మానవ మనుగడకు చెట్లే ప్రాణాధారమని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీశ్రీనివాస్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్లో బుధవారం ఆయన ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే భాధ్యత తీసుకోవాలని అన్నారు. సర్వమానవాళి తమ మనుగడ సక్రమంగా సాగించాలంటే మొక్కలు, మంచి పర్యావరణం చాలా అవసరమని అన్నారు. పర్యా వరణ పరిరక్షణ జరగాలంటే మొక్కలు విరివిగా నాటాలని, అవి పెద్ద పెద్ద వృక్షాలుగా ఎదగాలని అన్నారు. అప్పుడే ఆశించిన పర్యావరణ ప్రగతి సాధ్యమవుతుం దని అన్నారు. సమాజంలో సమూల మార్పులు తీసుకురావాలంటే అది యువతతోనే సాధ్యపడుతుందని అన్నారు. యువతీ యువకులు సామాజిక స్పృహతో మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి అనిల్ యాదవ్, గణేష్, శివకుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ

## హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలి : ఎంపిడివో

**వెల్దుర్తి, జూలై 5 ప్రభాతవార్త:** వెల్దుర్తి, మాసాయిపేట మండలాల్లో త్వరలో చేపట్టబోయే హరితహారాన్ని ప్రజల భాగస్వామ్యంతో ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శులతో హరితహారంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు రోడ్లకు ఇరువైపులా, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, ఇతర ఖాళీస్థలాల్లో మొక్కలను నాటి వాటిని సరంక్షించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు మూగజీవాలకు ఉచిత రేబీస్ టీకాలు

**నర్సాపూర్ పశుసంవర్ధక శాఖ ఏడి జనార్ధన్‌రావు**

**మెదక్, జూలై 5, ప్రభాతవార్త:** ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 6న నర్సాపూర్ పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు, పిల్లులకు రేబీస్ టీకాలను ఉచితంగా వేయనున్నట్లు పశుసంవర్ధక శాఖ ఏడి జనార్ధన్‌రావు తెలిపారు. రేబీస్ టీకాను ఫ్రెంచ్ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ 1885 జులై 6న ఈ టీకాను కనుగొన్నాడని తెలిపారు. ఆయన గౌరవార్థం ప్రతి సంవత్సరం జులై 6న జూనోసిస్ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. పెంపుడు పశువుల నుండి రేబీస్, ఎబోలా, ప్లేగ్, డెంగ్యు, జపనీస్ ఎన్‌సెఫలైటీస్ అనే వ్యాధులు ఉంటాయన్నారు. పెంపుడు కుక్కల, పిల్లుల నుండి ఈ వ్యాధులు మనుషులకు వ్యాపిస్తాయన్నారు. దీంతో మనుషులకు ఈ వ్యాధుల సోకకుండా రేబీస్ టీకాలు ఇస్తే నివారించ బడుతుందని తెలిపారు. ఈమేరకు పెంపుడు కుక్కల, పిలుల్ల యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉచితంగా ఇస్తున్న రేబీస్ టీకాలను ఇప్పించాలని నర్సాపూర్ పశుసంవర్ధక శాఖ ఏడి జనార్ధన్‌రావు తెలిపారు.

## ఇంటింటికీ మొక్కల పంపిణీ..



ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కొల్చారం, జూలై 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో బుధవారం స్థానిక సర్పంచి తిరుణగారి గోదావరి, పంచాయితీ కార్యదర్శి మమత, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, అంగన్వాడీ టీచర్లు శోభ, శ్రీమతమ్మల ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి గోదావరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి ఎన్నిక పట్ల హర్షం

**పెద్దశంకరంపేట, జూలై 5 ప్రభాతవార్త:** తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా గంగాపురం కిషన్‌రెడ్డి ఎన్నిక పట్ల పెద్దశంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ అధిష్టానం ఈటెల రాజేందర్‌ను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధినాయకత్వం రాష్ట్ర నాయకత్వం సారథ్యంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు శ్రావణ్‌కుమార్, దమ్ము సాయిలు, మంగలి కృష్ణ, బొగడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మహేష్‌రెడ్డి

**వెల్దుర్తి, జూలై 5 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన గొంగిరెడ్డిగారి మహేష్‌రెడ్డి నియమితులయ్యారు. బుధవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌లు ఉత్తర్వు జారీ చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకమైన మహేష్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తనకు ఇంతటి బాధ్యతను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి గాలి అనిల్ కుమార్, రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవీందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు.

## దౌల్తాబాద్ మండలానికి వచ్చిన రాగి విత్తనాలు

**దౌల్తాబాద్, జూలై 5 ప్రభాతవార్త :**
జాతీయ ఆహార భద్రత పథకం కింద దౌల్తాబాద్ మండలానికి 40 కేజీల రాగి విత్తనాలు వచ్చినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య తెలిపారు.బుధవారం మండలకేంద్రంలో రైతులకు ఆమె రాగి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాగులతో రక్తపోటు, గుండెపోటు, మధుమేహం లాంటి రోగాలు దరి చేరవని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శేరి వెంకట్‌రెడ్డి, ఏయంసీ మాజీ వైస్ చైర్మన్ భీములు, ఏఈవోలు సాయిరాం, శ్రీపతిరెడ్డి, వైష్ణవి, ప్రమీల, యంఏ సీఎస్ సంస్థ బుగ్గప్ప, గోపాల్, రైతు సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**కొల్చారం, జూలై 5 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన కొల్చారం మండలం రంగంపేట గ్రామ శివారులోని పెద్దమ్మగుడి ఆలయం సమీపంలో మెదక్-జోగిపేట ప్రధాన రహదారిపై బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన తోంద్రు శివరాజు, రంగంపేట గ్రామానికి చెందిన సాయిలు ద్విచక్ర వాహనాలపై ఎదురెదురుగా వస్తూ అదుపుతప్పి రంగంపేట శివారులోని టీ పాయింట్ సమీపంలో బలంగా ఢీకొన్నారు. ఈ ఘటనలో తోంద్రు శివరాజు తలకు తీవ్ర గాయమై రక్తస్రావమైంది. అతడిని వెంటనే 108 వాహనంలో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మరో వ్యక్తి సాయిలు కాలుకు గాయాలైనట్లు తెలిపారు.

# హరీష్‌రావు పర్యటిస్తే.. హవేలీ ఘనపూర్ ప్రజలు జైలుకా?

**-కనీస వసతుల కల్పనపై మంత్రిని అడిగే హక్కు మెదక్ ప్రజలకు లేదా?**
**-తెలంగాణ పిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**

**మెదక్ మున్సిపాలిటీ, జూలై5 ప్రభాతవార్త:**
మంత్రి హరీష్‌రావు పర్యటన సందర్భంగా కాలనీ సమస్యలు చెప్పడానికి వచ్చిన నిరుపేదలపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. మంత్రి హరీష్‌రావు పర్యటించిన ప్రతిసారి ఇక్కడి ప్రజలపై కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం నవాస గృహాల వద్ద నెలకొన్న సమస్యలపై మంత్రిని కలవడానికి వచ్చిన వారిని పోలీసులు అడ్డగించి అక్రమంగా కేసులు బనాయించారని ఆరోపించారు. ఈ కేసుకు సంబంధించిన అంశంపై తాను క్షుణ్ణంగా పరిశీలించానని ఆయన పేర్కొన్నారు. నిలువ నీడ లేని నిరుపేదలపై ఇలా కేసులు పెట్టడం పోలీస్ వ్యవస్థకు సరికాదన్నారు.

పోలీసులు ప్రజల పక్షాన ఉండాలి కానీ, అధికార పక్షం కొమ్ము కాస్తూ గుండాలా ప్రవర్తించడం తగదన్నారు. సమస్యలు విన్నవించుకోవడం నేరం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. అసలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ రాక్షస పాలన మరో వంద రోజుల్లో అంతమవుతుందని ప్రకటించారు. నరుపేదలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**PUBLIC NOTICE**
Notice is here by given that the document bearing document No. 1694/91, in favour of Chanubala Parvathamma with Schedule of the Property at Bontapally Village admeasuring 130 Sq.yds, Survey No.196, Sanga Reddy Grama Panchayat, SRO Narsapur, Jinnaram Mandal, Medak District, presently with H.No.4-133 has been misplaced and not traceable yet.
If found kindly inform to **Mr. Shakkari Jagadeeshwar,** H.No. 4-114, Veerabhadra Nagar Colony, Bontapally, Medak District.



కాశెగుడిసె గ్రామ కమిటీలో పాల్గొన్న ప్రతినిధులు

## చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేసి ఎమ్మెల్యే తన చిత్తశుద్ధిని చాటుకోవాలి

**చేర్యాల, జూలై 5, ప్రభాతవార్త :** చేర్యాల ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని జేఏసి నియోజకవర్గ నాయకుడు అందె అశోక్, జేఏసి మండల కన్వీనర్ బొమ్మగాని అంజయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కాశగుడిసెల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ సీఎంను ఒప్పించి చేర్యాల రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డలుగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తమ ప్రాంత అస్థిత్వం కోసం రాజకీయ ఎజెండాలను, పదవులను పక్కనపెట్టి కలిసి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్పూర్తితో ప్రత్యేక డివిజన్ సాధన కోసం జేఏసిని బలోపేతం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి మండల నాయకులు రాంపూర్ మాజీ సర్పంచ్ రంగు శివశంకర్ గౌడ్, బండారి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

**కాశెగుడిసెలలో జెఏసి గ్రామ కమిటీ ఎన్నిక...**

జేఏసి గ్రామ కన్వీనర్‌గా షెక్‌సమీర్, కోకన్వీనర్‌గా సుభాన్, ఖాసీం, కార్యదర్శిగా కమాల్, సహాయ కార్యదర్శి అబ్దుల్, మహబూబ్, కోశాధికారిగా అబ్దుల్, ప్రతినిధులుగా మహబూబ్‌దావుద్, సలీం మొత్తం 12 మంది ఎన్నికయ్యారు.

## చిన్నపాటి వర్షానికే కుంటను తలపిస్తున్న రన్నింగ్ కోర్టు మైదానం

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు**



చిన్నపాటి వర్షానికే నీట మునిగిన రన్నింగ్ కోర్టు

**సిద్దిపేట రూరల్, జూలై 5, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన రన్నింగ్ కోర్టు మైదానం చిన్నపాటి వర్షానికే కుంటను తలపించేలా మారిందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన రన్నింగ్ కోర్టు వినియోగంలోకి రాకముందే కుంటను తలపిస్తుందన్నారు. ఇలాంటి నిర్మాణాలతో కాంట్రాక్టర్లు, అధికారులు లాభపడుతారుతప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదన్నారు. నాసిరకం పనులతోనే కోట్లాది రూపాయల ప్రజాధనం నాశనం అవుతుందన్నారు. వెంటనే రన్నింగ్ కోర్టులను అందుబాటులోకి తేవాలన్నారు. సమావేశంలో గయాజుద్దీన్, అనిల్, బైరి సాయి పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జాతీయస్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతం చేయండి

**-జిల్లా సహాయ కార్యదర్శి జనగాం రాజ్‌కుమార్**




వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

**హుస్నాబాద్, జూలై 5, ప్రభాతవార్త :** ఏఐవైఎఫ్ జాతీయస్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జనగాం రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవరం పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఈ వర్క్‌షాప్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరువల్ల నిరుద్యోగ యువత సతమతమౌతున్నారని విమర్శించారు. పాలకులు ఇకనైనా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాయకుంట మంజూల, బోయిని సంపత్, రంజిత్, మణిదీప్, అజయ్, సాయిచరణ్ పాల్గొన్నారు.

## ఈటలను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు



ఈటలను కలిసిన బిజెపి నాయకులు

**హుస్నాబాద్, జూలై 5, ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను బుధవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి విజయ్‌పాల్‌రెడ్డి శామీర్‌పేటలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మిరుదొడ్డి, జూలై 5, ప్రభాతవార్త :** గ్రామ ప ంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దెల అంజయ్య అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు నేటీ నుంచి సమ్మెకు దిగుతున్నారని సమ్మె నోటీసును ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారే తప్ప వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఈనెల 5 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు సమ్మె బాటపడుతున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఓ రాజిరెడ్డికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

# నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి**



మాట్లాడుతున్న మల్లారెడ్డి

**కొమురవెల్లి, జూలై 5, ప్రభాతవార్త :** పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం మండల కమిటీ సమావేశం సనాది భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ, స్థలం ఉన్న వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి గృహలక్ష్మి పథకం కింద రూ. 3 లక్షలు కాకుండా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. స్థలం లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వలన్నారు. గృహలక్ష్మి పథకాన్ని ఎన్నికలకు వాడుకోకుండా నిజమైన అర్హులను గుర్తించి అందించాలన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వలేదని వెంటనే అందించి అదుకోవాలని కోరారు. రైతులకు రుణ మాఫీ చేసి పంట రుణాలు అందించాలన్నారు. కొమురవెల్లిలో మంత్రులు, ఎమ్మెల్యేలు పర్యటిస్తున్నారు తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన రాబోయే రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చెరుకు రమణారెడ్డి, తాడూరి రవీందర్, పార్టీ నాయకులు దాసరి కళావతి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి, బండకింది అరుణ్‌కుమార్, పుల్లంపల్లి సాయిలు, తేలు ఇస్తారి, మేకల కృపాకర్, బక్కెల్లి బాలకిషన్, అత్తిని శారద, తాడూరి మల్లేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమాజానికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

**గజ్వేల్, జులై 5 (ప్రభాతవార్త):** గజ్వేల్‌పట్టణంలో ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసి అపవిత్రం చేసిన మూకలకు ప్రభుత్వం మద్దతుతెలుపుతూ హిందువులను అరెస్ట్ చేయడం ఏమిటని విశ్వహిందూ పరిషత్ అఖిల భారత నాయకులు రామరాజు మండిపడ్డారు. బుధవారం ప్రజ్ఞాపూర్‌లో సీనియర్ న్యాయవాది, లోక్ సత్తా ఉభయ రాష్ట్రాల కన్వీనర్ బండారు రాం మోహన్‌రావు నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ హిందువులపై మతతత్వ మూకలు దాడి చేస్తే అన్యాయం జరిగిన వారి పక్షాన ప్రభుత్వ నిలబడాల్సిందిపోయి అన్యాయం జరిగిన వారినే అరెస్ట్ చేయడం తగదని, ఇది హిందూ సమాజం క్షమించబోదని అన్నారు. సిఎం కెసిఆర్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన నియోజకవర్గంలోనే మత ఘర్షణ జరుగుతుందే ఆపలేని సిఎం కెసిఆర్ దేశమంతా శివాజీ పాలన తెస్తామనిచెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మహారాష్ట్రకు పోయి శివాజీని పొగుడుతూ గజ్వేల్ లో శివాజీకి అవమానం జరిగితే స్పందించకపోవడం దారుణమన్నారు.



సందీప్‌ను పరామర్శిస్తున్న విహెచ్‌పి నేత రామరాజు

సిఎం కెసిఆర్ చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారని, హిందువులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరిం చారు. అనంతరం సోమవారం రాత్రి ర్యాలీ తీస్తున్న క్రమంలో ఒక వ్యక్తి దాడి చేయగా గాయపడ్డ సం దీప్‌ను వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మేము న్నామని ధైర్యం ఇచ్చారు. హిందూ సమాజం న్యాయం, ధర్మం వైపు పోరాడుతున్న సందీప్‌కు అండగా ఉంటామన్నారు. ఆయన వెంట విశ్వ హిందూ పరిషత్ కార్యదర్శి డాక్టర్ శశిధర్, తెలం గాణ రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు, బిజెపి సీనియర్ నాయకులు కప్పర ప్రసాద్‌రావు, విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు గ్యాదరి బలరాం, భజరంగ్‌దళ్ సంగమేశ్వర్, గంద్ర నరేందర్, బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ డిగ్రీ కాలేజీలో సీటు సాధించిన రజిని

**మర్కుక్, జులై 5 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి కళాశాల బిబి నగర్ ఆర్మీ డిఫెన్స్ డిగ్రీ కళాశాలలో మర్కుక్ మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన చాట్లపల్లి రజిని(16) సీటు సాధించి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. కఠిన తరహాలో జరిగిన శిక్షణలో సైతం ఫిజికల్ ఈవెంట్స్ లో ప్రథమ స్థానం సాధించి బుధవారం వెలువడిన జాబితాలో సీటు కైవసంచేసుకుంది. విద్యార్థిని రజిని తండ్రి చిన్న తనంలోనే మరణించగా ఆర్థిక స్థోమత లేకపోయినా తల్లి రాణి కష్టపడి చదివించింది. పేదరికం చదువుకు అడ్డుకాదని రజిని నిరూపించింది. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు, బంధువులు రజినిని అభినందించారు. గతంలో రజిని అక్క కృష్ణవేణి సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివి బిడిఎస్‌లో సీటు సాధించింది.

## గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు సిఎం కెసిఆర్ వెంటే

**-కరుణాకర్‌రెడ్డి, నూనె కుమార్‌యాదవ్**



మాట్లాడుతున్న కరుణాకర్‌రెడ్డి, నూనె కుమార్‌యాదవ్

**గజ్వేల్, జులై 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు సిఎం కెసిఆర్ వెంటే ఉంటారని బిఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందని ఇల్లు లేదన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కెసిఆర్ పాలనకు నిదర్శనమన్నారు. అభివృద్ధి చూడకుండా ప్రతిపక్ష పార్టీలు వికృత చేష్టలకు దిగడం సిగ్గుచేటన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలోని పేద ప్రజలకు గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఇంత పెద్ద అభివృద్ధి చేసిన కెసిఆర్ మళ్ళీ ఇక్కడి నుండే పోటీ చేస్తారని, అభివృద్ధి ఫలాలు పొందిన ప్రజలంతా లక్ష మెజార్టీ ఇచ్చి కెసిఆర్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

### మొక్కలను నాటేందుకు స్థలాలను పరిశీలించిన డీఆర్‌డీవో శ్రీనివాస్

**కొల్చారం, జూలై5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో మొక్కలను నాటేందుకు బుధవారం డీఆర్‌డీవో శ్రీనివాస్‌తోపాటు డీఎఫ్‌వో రవి ప్రసాద్, ఈఈ శ్రీనవాస్‌రావులు స్థలాన్ని పరిశీలించారు. అలాగే అంసానిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లోనూ మొక్కలు నాటేందుకు స్థలాను పరిశీలించాలని నివేదికను పంపించాలని సూచించారు. నర్సరీల్లో, పల్లె ప్రకృతి వనాల్లో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఏపీవో మహిపాల్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ సుదర్శన్, సిబ్బంది ఉన్నారు.



ఎంపీడీవోకు సూచనలు ఇస్తున్న డీఆర్‌డీవో శ్రీనివాస్



మాట్లాడుతున్న పోతరాజు రమణ

## ప్రజలను దగా చేస్తున్న ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ**

**చిన్నశంకరంపేట, జూలై 5, ప్రభాతవార్త:** ప్రజలను ప్రభుత్వం దగా చేస్తుందని, బిఆర్ఎస్‌ను ఇంటికి పంపేది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోతరాజు రమణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకుని సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని, ఏపిలో పార్టీ అధికారంలోకి రాదని తెలిసినా రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. పదవుల కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీనే అని, రెండుసార్లు ప్రధాని పదవి చేపట్టడానికి అవకాశం వచ్చిన తిరస్కరించిన ఘనత కేవలం గాంధీ కుటుంబానికే చెల్లుతుందన్నారు. రూ. 4 వేల పెన్షన్ కాంగ్రెస్ పార్టీ ఇస్తుందనగానే విమర్శలు చేసి ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు లేవని ప్రశ్నించిన కేటిఆర్, హరీష్‌రావులు మీ నియోజకవర్గాలను అభివృద్ధి చేసినట్లు, వేరే నియోజకవర్గాలను ఎందుకు అభివృద్ధి చేయడం లేదని ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడానికే బిఆర్ఎస్‌గా మార్చారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.

### పెట్రోల్ బంక్‌లో మోసం..లీటర్ కొట్టిస్తే అరలీటర్ పోశారు

**గజ్వేల్ టౌన్, జులై 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణ శివారులో రింగ్‌రోడ్డు సమీపంలో ఉన్న ఓ పెట్రోల్‌బంక్‌లో సంగుపల్లి గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్ పల్సర్ వాహనంలో బుధవారం రూ.110 పెట్రోల్ పోయించుకోగా అనుమానం రావడంతో బండిలో పెట్రోల్ పోయలేదని బంక్ యజమానితో వాగ్వాదానికి దిగారు. దీంతో బంక్‌లో పనిచేస్తున్న సిబ్బంది వాహనం నుండి ఒక డబ్బాలోకి పెట్రోల్ తీయడంతో అందులో నుండి అర లీటర్ పెట్రోల్ మాత్రమే బయటకు రావడంతో పెట్రోల్ పోయించుకున్న యువకుడు కోపంతో బంక్ యజమానితో వాగ్వాదానికి దిగాడు. సమీపంలో ఉన్న అతని గ్రామస్తులు పెట్రోల్ బంక్ వద్దకు వచ్చి బాటిల్ తీసుకొని గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఉదయ్‌కిరణ్ తెలిపారు. పెట్రోల్ బంక్‌లో మోసంపై అధికారులు తనిఖీ నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఆర్థిక సహాయం అందజేత

**గజ్వేల్, జులై 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామానికి చెందిన కమ్మరి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట కొల్గూరు మాజీ సర్పంచ్ తంగెలపల్లి ప్రభాకర్, మండల నాయకులు బూర్గుపల్లి కృష్ణారెడ్డి, దేవేందర్‌చౌదరి, మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్గర్, విక్రమాచారి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సేవ చేస్తే దైవ సేవతో సమానం

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట రూరల్, జులై 5, ప్రభాతవార్త :** దివ్యాంగులకు సేవచేస్తే దైవ సేవతో సమానమని.. ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులంతా దివ్యాంగులకు తోడ్పాటు అందించాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని శివమ్స్ గార్డెన్ లో బుధవారం మంత్రి సొంత డబ్బులతో 450 మంది దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలే పథకాలుగా రూపొందించి అమలుచేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. బస్సుపాసు రాని వికలాంగులు ఎవరైనా ఉంటే వారి వివరాలను క్యాంపు కార్యాలయంలో అందజేయలన్నారు. బస్సు పాసులకు కావాల్సిన అన్ని ఖర్చులు భరించి ఉచితంగా పాసులు అందిస్తానని భరోసా ఇచ్చారు. వికలాంగులకు ప్రతి నెల రూ.4016 పింఛన్ అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దేనని తెలిపారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో రూ.వెయ్యి, బిజెపి పాలిత రాష్ట్రాలతో రూ.600 పింఛన్ దాటడం లేదన్నారు. సిద్దిపేటలో వికలాంగుల సంక్షేమ భవనాన్ని నిర్మించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు కనకరాజు, పాల సాయిరాం, రాజ నర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, బర్ల మల్లికార్జున్, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో నారాయణరావుపేట మండలపరిధిలోని గుర్రాలగొంది గ్రామస్తులకు ఇండ్ల పట్టాలు, గౌడసంఘం స్థలానికి కేటాయించిన భూమి పట్టా సర్టిఫికెట్లు అందించారు.



దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్‌లు అందిస్తున్న మంత్రి హరీష్‌రావు



సిఎం కెసిఆర్‌కు లేఖను పంపుతున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

**మున్నూరు కాపుల**

## సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

**కోహెడ, జూలై 5, ప్రభాతవార్త :** మున్నూరుకాపుల సంక్షేమానికి వెంటనే ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా రూ.5 వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం కోహెడలో సిఎం కెసిఆర్ లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది మున్నూరు కాపులు ఉన్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపులకు మున్నారుకాపు ఫైనాన్స్ కార్పొరేషన ఏర్పాటు చేయాలన్నారు. 33 జిల్లాలోని ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థుల హాస్టల్ భవన నిర్మాణానికి ఒక ఎకరం స్థలాన్ని కేటాయించి రెండు కోట్ల నిధులు మంజూరు చేయాలన్నారు. జనాభా ప్రాతిపదిక మున్నూరు కాపులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలన్నారు. మున్నూరు కాపుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ సత్తినేని శ్రీనివాస్ పటలే, దామరకొండ సతీష్ పటేల్, బండమీది రాజమౌళి, బండారి కొమురయ్య, మేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ పునర్ నిర్మాణానికి విరాళం

**హుస్నాబాద్, జూలై 5, ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల గ్రామంలోగల శ్రీమహాలింగేశ్వర ఆలయ పునర్ నిర్మాణానికి బుధవారం పొత్తూర్ గ్రామానికి చెందిన సంకిటి రాణిరవీందర్‌రెడ్డి రూ, 11,116 విరాళాన్ని సర్పంచ్ తోడేటి రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాణిరవిందర్‌రెడ్డికి సర్పంచ్ రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### వరి వెద సాగుతో అధిక లాభాలు : ఎవో



మర్కుక్‌లో క్షేత్ర ప్రదర్శన నిర్వహిస్తున్న ఏఓ నాగేందర్‌రెడ్డి

**మర్కుక్, జులై 5 (ప్రభాతవార్త):** వర్షాకాలం సీజన్‌లో రైతులు వెదజల్లే పద్దతిలో వరి సాగుచేసి అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి తెలిపారు. మర్కుక్‌లో వెద సాగు చేసిన రాంమోహన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో క్షేత్ర ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండల పరిధిలో సుమారు 220 ఎకరాలలో వెదజల్లే పద్దతి ద్వారా సాగు చేస్తున్నారని తెలిపారు. వరిలో విత్తనం వెదజల్లే పద్దతిలో రైతాంగానికి అనేక లాభాలు ఉన్నాయని, నారుమడి పద్దతిలో ఎకరాకు 25 నుండి 30 కేజీల విత్తనం అవసరముంటుందన్నారు. నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందని, నారుమడికి రూ.2వేలకు పైగా ఖర్చు కాగా వరి నాట్ల కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ.6వేల ఖర్చు అవుతుండగా వెదజల్లే పద్దతిలో వరిసాగు చేస్తే ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరం కాగా కూలీల ఖర్చు అసలే ఉండదని, ఒక వ్యక్తి రోజుకు మూడు ఎకరాల వరకు సాగు చేసే వీలు ఉంటుందని సూచించారు. మండల రైతులు వెదజల్లే పద్దతి ద్వారా వరి సాగు చేసి అధిక దిగుబడి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విష్ణువర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్యవర్గం ఎన్నిక



మాట్లాడుతున్న రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, జూలై 5, ప్రభాతవార్త:** మండల రెడ్డి కార్యవర్గ సభ్యులను బుధవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా లింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణరెడ్డి, నాగేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నరసింహరెడ్డి, సెక్రటరీలుగా తిరుపతి రెడ్డి, రాంరెడ్డి, కోశాధికారిగా సాయిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాగా రెడ్డి, లచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, జగన్‌రెడ్డి, రైభస కన్వీనర్ లక్ష్మారెడ్డి, నందారెడ్డి, శ్రీమన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ర్యాలీలో పాల్గొంటే అరెస్ట్ చేస్తారా ?

**-బెయిల్ కోసం పిటిషన్ దాఖలుచేసిన న్యాయవాదులు**



మాట్లాడుతున్న న్యాయవాది నలగామ శ్రీనివాస్

**గజ్వేల్, జులై 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో ఇరువర్గాల ఘర్షణలో ఎలాంటి సంబంధం లేకుండా బిజెపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నలగామ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని మున్సిఫ్ కోర్టులో మాట్లాడుతూ మంగళవారం జరిగిన ర్యాలీలో పాల్గొన్న వారిపై ఉద్దేశపూర్వకంగా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటామని, సొంత ఖర్చులతో బెయిల్ మంజూరు కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా అరెస్ట్ చేసినవారిలో ముషణం కరుణాకర్‌గౌడ్, మహిపాల్, కాశమైన నవీన్, గచ్చుబాయ్ మహేష్‌గౌడ్, గుజ్జేటి సాయితేజలు ఉన్నారని, వీరికి త్వరలో బెయిల్ వచ్చేవిధంగా కృషిచేస్తున్నామన్నారు. న్యాయవాదులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బెయిల్ పిటిషన్ వేసినందుకు బిజెపి సీనియర్ నాయకులు ధరం గురువారెడ్డి అభినందించారు. ఆయన వెంట న్యాయవాదులు ఎన్నెల్లి స్వామి, నర్సింహ్మాచారి, వినోద్‌చారి తదితరులు ఉన్నారు.

### ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ

**చేర్యాల, జూలై 5, ప్రభాతవార్త :** చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూళ్మిట్ట మండలాల ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమావేశం బుధవారం ఏర్పాటు చేసుకుని సమస్యలపై చర్చించుకుని నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మంతెన చంద్రారెడ్డి, అధ్యక్షుడిగా కడుదూరి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రేణిగుంట నవీన్, ఉపాధ్యక్షులుగా కర్క చంద్రారెడ్డి, ఎండి.షాబీర్ పాషా, అశోక్‌రాజ్, పిల్లి ఆనంద్, నాగరాజు, సహాయ కార్యదర్శులుగా అయిత నందు, సుధాకర్, వినోద్, కోశాధికారిగా బాల లింగంలను ఎన్నుకున్నారు.



బిజెపి ఎన్నికల కమిటి చైర్మన్‌ను సన్మానిస్తున్న గోదావరి అంజిరెడ్డి

## ఈటెల రాజేందర్‌కు గోదావరి అంజిరరెడ్డి శుభాకాంక్షలు

**రామచంద్రాపురం, జులై 5, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఎన్నికల కమిటి చైర్మన్‌గా నియమితులైన మాజీ మంత్రి, హుజురాబాద్ శాసన సభ్యులు ఈటెల రాజేందర్‌ను బిజెపి దుబ్బాక నియోజకవర్గ పాలక్ సి అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గోదావరి అంజిరెడ్డి కలుసుకుని శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. షామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ నివాసానికి చేరుకుని సత్కరించి పార్టీ పరిస్థితిపై వివరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేష్, రాములు యాదవ్, భాస్కర్, పెంటారెడ్డి, రాజు, రాంబాబు, వీరారెడ్డి, శంకర్, రాములు గౌడ్, రమేష్ గుప్తా, కృష్ణారెడ్డి, శేఖర్ గౌడ్, జగన్ గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, పత్తి రాజు , నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డును పరిశీలించిన కార్పోరేటర్ పుష్ప



కాకతీయ నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి రోడ్డును పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్ దృశ్యం

**రామచంద్రాపురం, జులై 5, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి 80లక్షల రూపాయలు మంజూరు కావడంతో బుధవారం రోడ్డు నిర్మాణానికి కార్పోరేటర్ పుష్పనగేష్ జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ ఏఈ ప్రభు, కాలనీ వాసులతో కలిసి రోడ్డును పరిశీలించారు. రోడ్డు నిర్మాణానికి రెండు మూడు రోజుల్లో శ్రీకారం చుట్టనున్నట్లు కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పేర్కొన్నారు. కాలనీలో పలు చోట్ల డ్రైనేజి పైప్‌లైన్ కావాలని కాలనీ వాసులు వినతి చేయగా త్వరలోనే ప్రతిపాదనలు పంపి మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటామని కాలనీ వాసులకు హామి చేశారు. కార్యక్రమంలోకలనీ వాసులు ప్రభాకర్‌రెడ్డి, రమేష్, మునిందర్, సలాం, భాను, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దళితులందరికీ దళిత బంధును ఇవ్వాలి

**కెవిపిఎస్ నాయకుల డిమాండ్**

**కంది, జులై 5, ప్రభాతవార్త:** అర్హులైన దళితులందరికి దళిత బంధు కింద 10 లక్షల రూపాయలు కేటాయించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన కందిలోని మండల పరిషత్ కార్యాలయంలో దళితులందరికి దిళత బందును అందచేయాలని సూపరిండెంట్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ దళితుల ఎంపిక ప్రక్రీయలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శంకగా అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. అర్హులైన దళితులందరికి 10లక్షల రూపాయలు కేటాయించి ఆదుకోవాలని వినతి చేశారు. అర్హులకు అన్యాయ జరిగితే కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి, రైతు సంఘం మండల కార్యదర్శి ఎన్ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవరత్నంకు ఎక్స్‌లెన్స్ అవార్డు



జీవరత్నంను ఎక్స్‌లెన్స్ అవార్డుతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే,చైర్మన్

**సంగారెడ్డి, జులై 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో (టిఆర్‌విఎస్) సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బుధవారం ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గుమ్మడిదలకు చెందిన జీవరత్నంను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ వాసుదేవరెడ్డి, జబర్దస్త్ ప్రేమ్, వన్స్‌మోర్ వాసు చేతుల మీదుగా ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జీవరత్నంను శాలువతో సత్కరించారు.

## హత్నూర మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షునిగా కృష్ణ

**హత్నూర జులై 5,ప్రభాతవార్త:** హత్నూర మండలం కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షునిగా కె.కృష్ణను ఎన్నిక చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.హహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారని అధ్యక్షునిగా ఎన్నికైన కె.కృష్ణ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటి వరకు బోర్పట్ల గ్రామానికి చెందిన పి.కిష్టయ్య పార్టీ అధ్యక్షునిగా వ్యవహరించారు. అకస్మాత్తుగా నూతన అధ్యక్షునిగా కె.కృష్ణను పార్టీ ఎన్నిక చేయడం మండలంలో హట్ టాపిక్‌గా మారింది. ఇప్పటి వరకు వర్గలు లేకుండా సాగుతున్న హత్నూర మండల పార్టీలో రెండు వర్గాలుగా నాయకులు చీలిపోయారని ఈప్రకటన ద్వారా తెలుస్తోంది.ఇంత వరకు నాయకులు, కార్యకర్తల అబిప్రాయంతో అధ్యక్షని ఎన్నిక జరిగేదని, ఇప్పుడు అకస్మాత్తుగా ఎవరి అబిప్రాయాలు తీసుకోకుండా పార్టీ మండల అధ్యక్షున్ని ప్రకటించడం భిన్నంగా జరిగిందని పార్టీ కార్యకర్తలు పలువురు అబిప్రాయ పడుతున్నారు.

## కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా సుజాత

**హత్నూర జులై 5,ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోకజ వర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన దానంపల్లి సుజాత ఎన్నికైనట్లు పార్టీ పర్గాల వారు తెలిపారు. ఇందుకు సంబందించిన నియమక పత్రంను గురువారం గాంధీ భవన్‌లో పార్టీ రాష్ట్రనాయకుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు వారు తెలిపారు.

**ఉత్సాహంగా ఫ్రైడ్‌ఆఫ్ తెలంగాణ అవార్డుల ప్రదానం**

బంజారాహిల్స్‌లోని పార్క్‌హయత్ హోటల్‌లో రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఫ్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డుల ప్రదానోత్సవం కనుల పండువగా జరిగింది. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబ ర్చిన 30 మందికి అవార్డులు అచీవర్ ఎమర్జింగ్ విభాగాల్లో అవార్డులు అందజేశారు. సినీ నటుడు మురళీమోహన్ మిసెస్ ఇండియా ఇంటర్నే షనల్ శిల్పారెడ్డి రత్నదీప్ ఎండీ సందీప్ అగర్వాల్, ఫెర్నాండేజ్ ఆసుపత్రి వ్యవస్థాపకులు రాలు ఎవిటా ఫెర్నాండేజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**హైదరాబాద్‌లో జరిగిన నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ రోడ్ షో**

నార్త్ ఈస్ట్ ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లో నార్త్ ఈస్ట్‌గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2వ రోడ్‌షోను విజయవంతంగా నిర్వహించింది. ఈ ఈవెంట్ 300 కంటే ఎక్కువ మంది పాల్గొనే వారి నుంచి గణనీయమైన దృష్టిని ఆకర్షించడం ద్వారా ఆశాజనకమైన గమనికను పొందింది. డోనర్ నార్త్ ఈస్ట్ రీజియన్ మంత్రిత్వ శాఖలోని సీనియర్ ప్రభుత్వ అధికారులు తమ గౌరవ ప్రదమైన ఉనికిని ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఈశాన్య మండలి కార్యదర్శి మోసెస్ చలై, ఎండీఓఎన్ఈఆర్ జాయింట్ సెక్రటరీ హర్ ప్రీత్‌సింగ్ హాజరయ్యారు.



జిల్లా బిసి రాజకీయ ఐక్యవేదిక సభలో పాల్గొన్న పులిమామిడి రాజు

## బిసి జనాభా ప్రకారం సీట్లు కేటాయించాలి

**-ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు**

**సదాశివపేట, జులై 5, ప్రభాతవార్త:** భారత దేశ జనాభాలో 50 శాతం ఉన్న బిసిలకు చట్ట సభల్లో (శాసన సభ, పార్లమెంట్ సభలో) రెండు శాతం కూడా సీట్లు కేటాయించడం లేదని, జనాభా దామాశ ప్రకారం వచ్చే ఎన్నికల్లె బిసిలకు సీట్లు కేటాయించాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు, బిఆర్‌ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా బిసి రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమాశాన్ని నిర్వహించారు. సమావాశానికి ముఖ్య అతిథిగా హాజరైన పులిమామిడి రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య సిద్ధించిన నాటి నుంచి బిసిలను ఆయా రాజకీయ పార్టీలు జండాలు మోసేందుకే వినియోగించుకున్నారని విచారం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టి రాజకీయంగా జనాభా ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.వచ్చే ఎన్నికల్లె బిసిలకు ఉమ్మడి మెదక్ జిల్లాలో 4 శాసన సభ, 1 పార్లమెంట్ స్థానంలో బిసిలు పోటీ చేసేలా రిజర్వు చేయాలని హితవు పలికారు. ఆయా రాజకీయ పార్టీలోని బిసి నాయకులు ఇందుకు అనుగుణంగా తమ పార్టీలు బిసిలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని పులిమామిడి రాజు సూచించారు. కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల బిసి నాయకులు పాల్గొన్నారు.

## ఉరూరా బెల్టు షాపులు-నడి రోడ్డుపైనే మద్యం అమ్మకాలు

**కంగ్టి, జులై 5, ప్రభాతవార్త:** ప్రభుత్వానికి ఏమేరకు ఆదాయం వస్తుందో తెలియదు కాని గ్రామాల్లోని వీధులు మధ్యం దుర్వాసనతో కంపుకొడుతున్నాయి. మండలంలోని తడ్కల్ గ్రామంలోనే ఒక మధ్యం దుకాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినా ఏ గ్రామాన్ని పరిశీలించిన మధ్యం అందుబాటులో దొరుకుతోంది. తెలంగాణను బంగారు తెలంగాన అవుతుందో లేదో కాని గ్రామాల్లోని యువత మధ్యంమత్తులో పడి తమ బంగారు భవిష్యత్తును మాత్రం నాశనం చేసుకుంటున్నారన్న ఆరుపణలు బలంగా వినిపిస్తోంది. ఆటో ట్రాలీలో మధ్యం సీనాలను నింపుకుని గ్రామాల్లోని బెల్ట్ షాపులకు యదేశ్చగా సరఫరా చేస్తూ మూడు పూవులు ఆరు కాయలుగా తమ అక్రమ వ్యాపారాన్ని నిర్విరామంగా నడుపుకుంటున్నా సంబంధిత అధికారులకు మాత్రం పట్టకపోవడం విడ్డూరంగా ఉందని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ షాపుల్లో మధ్యం ఎంఆర్‌పి ధర కన్నా అధికారంగా తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## సభ్యుల సహకారంతోనే సొసైటీ అభివృద్ధి : రమేష్



కొత్తపల్లి సొసైటీ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రమేష్ దృశ్యం

**పాపన్నపేట, జులై 5, ప్రభాతవార్త:** సహకారం సంఘం సభ్యుల సహకారంతోనే సంఘం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ వెల్లడించారు. బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లిలో కొత్తపల్లి సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో 39వ మహాజన సభను చైర్మన్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. సొసైటీ ఆధ్వర్యంలో రసాయన ఎరువులు, విత్తనాలతో పాటు జీలుగు బస్తాలను విక్రయిస్తున్నామని, సభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సొసైటీ పరిధిలోని కొడుపాక, కుర్తివాడ గ్రామాల్లో దాన్యం నిల్వల కోసం 10వేల మెట్రిక్ టన్నుల గోదాములు నిర్మిస్తామని పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుకాణాల్లోనే రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసి సంఘం అభివృద్ధికి సహకరించాలని వినతి చేశారు. నానో డిఏపి 25 బాటిల్లు కొనుగోలు చేస్తే ఎలక్ట్రానిక్ పిచికారి పంపును ఉచితంగా అందచేస్తామన్నారు. సొసైటీ సభ్యులు మృతి చెందితే దహన సంస్కారాలకు 10వేల రూపాయలను అందించేందుకు ప్రతపాదనాలు, 1లక్ష రుణమాఫి కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సభ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే వడ్డి భారం అధికంగా ఉండదన్నారు. రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభ్యున్నతికి చేయుత అందించాలన్నారు. కార్యక్రమంలో ఎల్లాపూర్ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ పి నర్సింలు, సందీప్, డిసిసిబి మేనేజర్ సౌభాగ్య, డైరెక్టర్లు శోభారాణి, నర్సింలు, సుధాకర్‌రెడ్డి, నాగమ్మ, మహిపాల్, దుర్గమ్మ, జాఫర్, బీమప్ప, రాజు, సంతోష్, సత్యనారాయణ, సిబ్బంది రవి, వెంకటేశం, నారాయణ, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించండి

**కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థి వేడుకోలు**



కలెక్టర్ కార్యాయలంలో వినతి పత్రం అందజేస్తున్న కుటుంబ సభ్యుల దృశ్యం

**ఝరాసంగం, జులై 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని కేంద్రీయ విద్యాలయంలో మూత్రశాల గోడ కూలి గాయాలపాలైన విద్యార్థి పెద్దదొడ్డి బస్వంత్ (9వ తరగతి) చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయాలని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా విద్యార్థి జశ్వంత్, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గోడకూలి ప్రమాదానికి గురై జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణ శివారులోని ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్నట్లు పేర్కొన్నారు. తన తల్లిదండ్రలు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోసిస్తున్నారని, పేదరికంలో మగ్గుతున్న తాము చికిత్స కోసం డబ్బులు పెట్టుకునే స్థితిలో లేమని, అందుకు చికిత్స కోసం ప్రభుత్వం డబ్బులు మంజూరు చేసేలా చూడాలని వినతి చేశారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీ కమిషనర్‌గా సుజాత



నూతన కమిషనర్‌కు పుష్పగుచ్చం అందిస్తున్న ఇంతియాజ్

**సంగారెడ్డి మున్సి పాలిటి జులై 5,ప్రభాతవార్త:** సంగారెడ్డి మున్సిపాలిటి నూతన కమీషనర్‌గా సుజాత బుదవారం పదవి బాద్యతలు స్వీకరించారు. ఇంత వరకు కమీషనర్‌గా పనిచేసిన చంద్రశేఖర్ జిహెచ్‌ఎంసికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సుజాత కమీషనర్‌గా బదిలీపై వచ్చారు. కమీషనర్‌గా బాద్యతలు చేపట్టిన కమీషనర్ సుజాతకు డిఇఇ ఇంతియాజ్,ఆర్ఐ సూర్య ప్రకాష్‌లు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.కార్యాలయం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏయిర్‌పోర్టుకు వెళుతూ లారీని ఢీ కొన్న కారు

**ఒకరి మృతి, మరొకరిక గాయాలు**

**సదాశివపేట, జులై 5, ప్రభాతవార్త:** కర్ణాటకలోని బీదర్ నుంచి హైద్రాబాద్‌లోని ఎయిర్‌పోర్టులో వ్యక్తిని దింపివచ్చేందుకు వెళుతున్న క్రమంలో అదుపు తప్పి కారు లారీని ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందగా మరో వ్యక్తి గాయాలకు గురైన సంఘటన బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో పట్టణ శివారులోని బైపాస్ రోడ్డులో చోటు చేసుకుంది. సదాశివపేట ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి



లారీని ఢీకొన్న కారు దృశ్యం

పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా మైలూర్ గ్రామానికి చెందిన ఉప్పరి నాగేష్ (29) తన కారు (ఎంహెచ్ 02సిడి 1723) లో తన స్నేహితుడి తండ్రి చెనై నివాసి కృష్ణమూర్తి (70)ని హైద్రాబాద్‌లోని ఎయిర్ పోర్టులో దింపేందుకు వెళుతున్న క్రమంలో పిఎస్ఎంల్ చౌరస్తా వద్ద అతివేగంగా వెళుతున్న కారు డివైడర్‌ను ఢీకొని రోడ్డు అవతలి వైపు కారు పల్టీ కొటిగా అదే సమయంలో హైద్రాబాద్ నుంచి జహీరాబాద్ వైపు వెళుతున్న లారీ ఢీకొందన్నారు. ప్రమాదంలో కారు డ్రైవర్ నాగేష్ అక్కడికి అక్కడే మృతి చెందగా వాహనంలో ప్రయాణిస్తున్న కృష్ణమూర్తికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం సన్‌రైజ్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**ఝరాసంగం, జులై 5, ప్రభాతవార్త:** కూలి పనికి వెళ్లిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం...జహీరాబాద్ పట్టణానికి చెందిన యండి ఆహ్మద్ (36) గ్రైనేట్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషి స్తున్నాడన్నారు. ఈ నెల 1వ తారీఖున ఆహ్మద్ ఉదయం పని నిమిత్తం మండలం లోని జునేగావ్ గ్రామానికి తోటి వర్కర్‌తో కలిసి వెళ్లి రాత్రికి ఇంటికి తిరిగిరాలే దన్నారు. ఆహ్మద్ కోసం ఎదురు చూసిన కుటుంబ సభ్యులు బంధువులు, సన్నిహితుల వద్ద ఆచూకి కోసం గాలించిన ఫలితం లేకపోవడంతో 3వ తేదీన కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేశామన్నారు. ఈ నెల 4వ తేదీ సాయంత్రం 6 గంటల ప్రాంతంలో కుప్పానగర్ గ్రామ శివారులో ద్విచక్ర వాహనం (ఎపి 23బి 139) బోల్తా పడి అటుగా యువకుడి మృతదేహాన్ని గుర్తిం చామని, మృతి చెందిన యువకుడు ఆహ్మద్‌గా కుటుంబ సభ్యులు గుర్తించినట్లు పేర్కొన్నారు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడ్డటంతోనే యువకుడు ఆహ్మద్ మృతి చెందినట్లుగా తెలుస్తోందని, ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్‌రెడ్డి వివరించారు.



మృతి చెందిన యువకుడిని పరిశీలిస్తున్న ఎస్ఐ దృశ్యం

## విద్యార్థిని ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందచేస్తున్న ఆత్మకూరు నాగేష్ దృశ్యం

**సదాశివపేట, జులై 5, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన పేద విద్యార్థిని కళ్లెంల సమ్మయ్య కుమార్తె ఉన్నత చదువుల కోసం బిఆర్ఎస్ నాయకులు, ఆత్మకూరు నాగేష్ ఫౌండేషన్ చైర్మన్ ఆత్మకూరు నాగేష్ తన వంతుగా బుధవారం ఆర్థిక సహాయం అందచేశారు. హైద్రాబాద్‌లోని సెంట్ మేరీస్ ఇంజనీరింగన కళాశాలలో రెండవ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుకు సమ్మయ్య వినతి మేరకు ఆర్థిక సహాయం చేసినట్లు ఆత్మకూరు నాగేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నాగేష్ మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం పరిధిలోని ఏ గ్రామ వాసులైనా పేదరికంతో ఉన్నత చదువులు అందుకునేందుకు దూరం కావాల్సి వస్తే తమ ఫౌండేషన్ సహకారంతో తన వంతు సహకారం అందించేందుకు సిద్దంగా ఉంటానన్నారు. ఇంత వరకు ఎందరో పేద విద్యార్థుల చదువకు చేయత అందించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు అందించి అందరికి అందుబాటులో ఉంటామని వివరించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు శ్రీకర్‌రెడ్డి, పట్నం మురళి, బక్కప్ప, సాయి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ అభివృద్ధికే బిఆర్ఎస్‌లో చేరుతున్నా : ఢిల్లీ వసంత్

**సంగారెడ్డి, జులై 5, ప్రభాతవార్త:** వెనుకబడిని జహీరాబాద్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే అధికార పార్టీ అయిన బిఆర్ఎస్‌లో చేరుతన్నట్లు సామాజిక ఉద్యమ కారుడు ఢిల్లీ వసంత్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఢిల్లీ వసంత్ మా ట్లాడుతూ తెలంగాణలో కొనసాగు తున్న అభివృద్ధితో పాటు అబ్‌కి బార్ కిసాన్‌కి సర్కార్ అని ఢిల్లీలో కేసిఆర్ ప్రకటనకు ఆకర్షితుడినై కారెక్కినట్లు పేర్కొన్నారు. ఈ నెల 10వ తారీఖున జహీరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు సమ క్షంలో తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. 20 సంవత్స రాలుగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాల్లో పాల్గొన్న ట్లు గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తనను తమ పార్టీలో చేరాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆహ్వానించినా తిరస్కరించినట్లు, తెలం గాణ కొరకు పోరాటాలు చేశానన్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి పార్టీ భిఫాంపై ఎమ్మెల్యేగా పోటీ చేసినట్లు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ అయ్యే వరకు తాను ఢిల్లీలోనే ఉండి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గత 3 సంవత్సరాలుగా జహీరాబాద్‌లో నివాసం ఉంటూ సామాజిక, స్వచ్ఛంద సేవా కార్య క్రమాలు నిర్వహిస్తూ ప్రజల మధ్య చురుకుగా ఉంటున్నట్లు వివరించారు. జహీ రాబాద్ ప్రాంతం అభివృద్ధికి సరైన వేదిక బిఆర్ఎస్ అని గ్రహించి బిఆర్ఎస్‌లో చేరు తున్నానన్నారు. కార్యక్రమంలో డిక్కీ జిల్లా ఇంచార్జి ఎల్ జనార్థన్, ప్రొఫెసర్ జనార్ధన్, రైతు నాయకులు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఢిల్లీ వసంత్

## కంగ్టిలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**కంగ్టి, జులై 5, ప్రభాతవార్త:** ఆర్థిక సమస్యలతో మెరుగైన వైద్యం అందుకోలేక అవస్థలు పడుతున్న వారికి చికిత్స అందించేందుకు బుధవారం మండల కేంద్రమైన కంగ్టిలోని బసవ ప్రదీప్ కళ్యాణ మండలంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు, మాజీ కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు చేరుకుని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల బాగోగుల తెలుసుకునేందుకు గత 6 మాసాలుగా ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లోని నిరుపేదలకు నిత్యావసర సరుకులు, పేదల వివాహానికి ఆర్థిక సహాయం చేస్తున్నట్లు గుర్తు చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంజు గౌడ్, క్రిష్ణ మూర్తి, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యుల దృశ్యం



ఎమ్మెల్యే రాజేందర్‌ను సన్మానిస్తున్న బిజెపి సీనియర్ నాయకులు

## ఈటెల రాజేందర్‌కు ఘన సన్మానం

**రామాయంపేట,జులై 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటి అధ్యలుగా ఎన్నికైన హుజురాబాద్ శాసనసభ్యులు ఈటేల రాజేందర్‌ను జిలాకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు. రాబోయే ఎన్నికలను ఈటెల నాయకత్వంలో విజయవంతంగా నిర్వహిస్తారని వారు ఆశాభావం వ్యక్తం ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్‌రెడ్డి, బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, విజయ్, అసెంబ్లీ కన్వీనర్ మధు, జిల్లా అధికార ప్రతినిధులు నందారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

**సదాశివపేటలో...**



ఈటెల రాజేందర్‌ను సన్మానిస్తున్న నియోజకవర్గ బిజెపి నాయకులు

**సదాశివపేట, జులై 5, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటి చైర్మన్‌గా నియామకమైన హుజురాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌ను నియోజకవర్గ బిజెపి నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. హైద్రాబాద్‌లోని ఈటెల రాజేందర్ నివాసానికి నాయకులు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి పూల బొకేలు అందించి శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే శసన సభ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం తథ్యమని శివరాజ్ పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కోరు సంగమేశ్వర్, సంగారెడ్డి నియోజకవర్గ కో-కన్వీనర్ రేజింతల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, విష్ణువర్ధన్‌రెడ్డి, సంగమేశ్వర్, సత్యనారాయణ, శ్రీశైలం, సార కృష్ణ, కరాటే కృష్ణ, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి మున్సిపాలిటీలో..**



ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దేశ్‌పాండే

**సంగారెడ్డి మున్సి పాలిటీ జులై 5,ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర ఎన్నికల కమీటి చైర్మన్‌గా ఎన్నికైన ఈటేల రాజేందర్‌ను, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే బుధవారం షామీర్‌పేటలోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కిషన్‌రెడ్డి నాయకత్వలో రాష్ట్రంలో పార్టీ ఆధికారంలోకి వస్తుందని అన్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు వెంకటనర్సింహ్మారెడ్డి,మందుల నాగరాజు,దోమల విజయకుమార్,రాకేష్ గౌడ్,బాను పాల్గోన్నారు.

## రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా మార్చాలి



రిలే నిరాహార దీక్ష చేస్తున్న దృశ్యం

**రామాయంపేట,జులై 5, ప్రభాతవార్త:** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా చేయాలని చేస్తున్న రీలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 101వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిజాంపేట మండలానికి చెందిన గిరిజనులు, అలాగే రామాయంపేటకు తండాకు చెందిన గిరిజనులతో ర్యాలీతో వచ్చి రామాయంపేట రెవెన్యూ డివిజన్ చేయాలని తమ వంతు మద్దతుగా దీక్షా శిభిరానికి వచ్చి సంపూర్ణ మద్దతు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మా దేవేందర్‌రెడ్డికి చిత్తశుద్ది ఉంటే వెంటనే రెవెన్యూ డివిజన్ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తిసుకెళ్లి రామాయంపేట ప్రజల ఆకాంక్షను నేరవేర్చాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయని పక్షంలో ప్రభుత్వంపై వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, సురేష్, జేఎసి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## నేడు మండల అభివృద్ధి పనులకు శ్రీకారం

**పనులను శ్రీకారం చుట్టనున్న ఎమ్మెల్యే**

**ఝరాసంగం, జులై 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బర్దీపూర్, కుప్పానగర్, కక్కరవాడ, గుంతమర్పల్లి గ్రామాల్లో ఎస్‌డిఎఫ్ నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి పేర్కొన్నారు. కక్కరవాడ గ్రామంలో యాదవులకు గొర్రెల పంపిణి కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్‌లు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే అభివృద్ధి పనుల శంకుస్థాపనకు మండలంలోని ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాచయ్యస్వామి సూచించారు.

**బాదం పప్పుతో ఎక్కువ ప్రయోజనాలు**

బాదం పప్పుతో ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయి. భారతదేశంలో మధుమేహం, రక్తపోటు ఊబయం, డైస్లిపిడెమియా వంటి నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల భారం అధికంగా ఉంది. ఈ వ్యాధుల నుండి నుంచి ఉపశమనం కలగాలంటే బాదంపప్పు అవసరం. ఆర్యోకర మైన జీవనశైలిని అవలంబించడం సాధారణ శారీరక శ్రమలో పాల్గొనడం ఆహారపు అలవాట్లను మెరుగుపచడం ద్వారా ఎన్సీడీలు చాలా వరకు నివారించగలవని నియంత్రించగలమని నిపుణు లు అంగీకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్సీడీ వ్యాధుల గురించి ఫిట్‌నెస్ నిపుణులు సెలబ్రిటీ మాస్టర్ ఇన్‌స్ట్రక్టర్ యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ తను చూసే ప్రతి ముగ్గురి క్లయింట్‌లలో ఒకరు టైపు2 మధుమేహం గుండె సమస్యలు చాలా మంది బరువు సంబంధిత సమస్యలతో వుంటున్నా రన్నారు.